# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 28.02.2025 | 24 క్యారెట్లు 88,215.00 | కిలో వెండి 1,07,445.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:129

www.vishalabharati.com





## తెలంగాణ 'రైజింగ్'ని ఎవరూ ఆపలేరు



- రాష్ట్రం క్రేజ్ పెట్టుబడులతో తెలిసొచ్చింది
- ప్రపంచస్థాయి నగరాలతోనే హైదరాబాద్ పోటీ
- అనుమానించిన వాళ్లే అభినందిస్తున్నారు
- ఏడాదిలోనే అత్యధిక పెట్టుబడులు రాబట్టాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ప్రారంభం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సత్తా ఏంటో, దానికున్న క్రేజ్ ఏంటో గత రెండు దఫాల దావోస్ సమావేశాల్లో కుదిరిన ఒప్పందాలతో, తాజాగా ముగిసిన బయోఏషియా సదస్సుతో ప్రపంచానికంతటికీ తెలిసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్ అని తాను అన్నప్పుడు మొదట్లో సాధ్యమేనా? అని కొందరు సందేహాలు వ్యక్తం చేశారని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడులు, ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలు, జరుగుతున్న పరిణామాలతో అందరూ తమ సత్తాను అంగీకరిస్తున్నారని తెలిపారు. తమ ప్రభుత్వాన్ని అనుమానించినవాళ్లే నేడు అభినందిస్తున్నారని చెప్పారు. దావోస్ సమావేశాల్లో మొదటి దఫా రూ.41 వేల కోట్లు, రెండోసారి రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలను సాధించామని ప్రస్తావించారు. నిన్ననే ముగిసిన బయోఏషియా అంతర్జాతీయ సదస్సులో దిగ్గజ ఫార్మా కంపెనీలతో

..మిగతా 2 లో



## తాగునీటికే ప్రాధాన్యం

### సాగర్‌లో మిగిలిన నీటిని పొదుపుగా వాడుకోండి

- 2 రాష్ట్రాలకు కృష్ణా బోర్డు చైర్మన్ సూచన
- వినియోగంపై 15 రోజులకోసారి ఈఎన్‌సీ స్థాయిలో సమీక్ష
- ఏపీ ఎక్కువ నీటిని వాడుకుందన్న తెలంగాణ
- తెలంగాణకు 40, ఏపీకి 20 టీఎంసీలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నాగార్జున సాగర్‌లో మిగిలి ఉన్న జలాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సర్దుకుంటూ వాడుకోవాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సూచించింది. గురువారం హైదరాబాద్ జలసౌధలోని కేఆర్ఎంబీ కార్యాలయంలో సాగర్, హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను సాగు, తాగునీటి అవసరాలకు

..మిగతా 2 లో

# ఆ 8 మంది చనిపోయారా..?

## వారు బతికే అవకాశం లేదు

- కాంట్రాక్టు సంస్థ జేపీ అసోసియేట్స్ కీలక ప్రకటన
- ఆరు రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- సొరంగం లోపలికి వెళ్లినా కనిపించని ఫలితం
- టీబీఎం చుట్టూ పేరుకుపోయిన బురద, రాళ్లు
- టీబీఎంను కట్ చేస్తున్న సహాయక బృందాలు
- పై నుంచి ఉబికి వస్తున్న నీటి ఊట
- 2–3 రోజుల్లో ఆపరేషన్ పూర్తిచేస్తామన్న మంత్రి




*"ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఆరు రోజులుగా విపరీతంగా రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు. టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద జరిగిన ప్రమాదంతో లోపల చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేవీ సిబ్బందితోపాటు సాంకేతిక నిపుణులు శక్తి వంచనలేకుండా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నా చిక్కుకున్న 8 మందిని బయటకు ఎప్పుడు తీసుకువస్తారో ఇంకా ఎన్నిరోజుల సమయం పడుతుందో ఎవరికీ అంతుచిక్కడం లేదు. సహాయచర్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సొరంగంలో కూరుకుపోయిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)ను గ్యాస్ కట్టర్లతో ముక్కలుగా కత్తిరించే ప్రక్రియను ప్రారంభించారు. కట్టర్‌తో కూడిన టీబీఎం మొత్తం 140 మీటర్ల పొడవుంది. అందులో టీబీఎం ఒక్కటే 1,500 టన్నుల బరువుతో... రెండు ప్లాట్‌ఫాంలుగా 120 మీటర్ల పొడవుంది. ప్రమాదం కారణంగా దీనిపై భారీగా బురద, మట్టి, రాళ్లు పేరుకున్నాయి. వీటిని తొలగిస్తూనే యంత్రాన్ని ముక్కలుగా కోస్తున్నారు. అదేసమయంలో 12వ కిలోమీటరు నుంచి సొరంగంలో మేటవేసిన బురద, నీళ్లు, రాళ్లు, వ్యర్థాలను తొలగిస్తున్నారు. బీఆర్‌వో, నేవీ, ఆర్మీ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, హైడ్రా, ర్యాట్ హోల్ మైనర్స్, వివిధ ప్రైవేటు నిర్మాణ సంస్థలు ఈ సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయి. రైల్వేశాఖ సైతం ఒక బృందాన్ని పంపించింది.

**కాంట్రాక్టు సంస్థల కీలక ప్రకటన..**

సొరంగంలో చిక్కుకున్న 8 మంది చనిపోయి ఉండవచ్చంటూ టన్నెల్ కాంట్రాక్టర్ కంపెనీ జేపీ అసోసియేట్స్ ప్రకటించం కలకలం రేపింది. సొరంగం చివరి భాగం వరకు వెళ్లిన సహాయక బృందాలకు కార్మికుల ఆచూకీ కన్పించలేదు. సొరంగాలకు సంబంధించిన ప్రముఖ నిపుణుడు

..మిగతా 2 లో



## టన్నెల్ ఘటనలో.. సర్కారు విఫలం

- 6 రోజుల్లో తట్టెడు మట్టీ తీయలేదు
- సీఎంకు వచ్చి చూసే సమయం లేదా?
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ ధ్వజం
- టన్నెల్ లోనికి అనుమతించనందుకు నిరసన

2 లో



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- బీజేపీ నేతపై చేయి చేసుకున్న ఎస్సై
- మార్చి 3న కరీంనగర్, నల్లగొండలో కౌంటింగ్

2 లో



## రూ.100 కోట్లతో చిట్టీల వ్యాపారి పరార్

- 2 వేల మందిని మోసం చేసిన పుల్లయ్య
- హైదరాబాద్‌లో లబోదిబోమంటున్న బాధితులు

2 లో

# రేవంత్ సీఎం నువ్వా.. నేనా..?

## ఏ ప్రాజెక్టును అడ్డుకున్నానో నిరూపించు

- నేను ఒక్క ప్రాజెక్టు అడ్డుకున్నట్లు తేలినా.. దేనికైనా రెడీ
- మీ చేతకానితనాన్ని ఇతరులపై రుద్దుతారా
- మమ్మల్ని అడిగి ఎన్నికల్లో హామీలిచ్చారా..?
- కేంద్రం అనుమతితో ప్రాజెక్టులు తలపెట్టారా..?
- బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు భయపడను
- సీఎం వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణకు సంబంధించిన ఏ ప్రాజెక్టునైనా తాను అడ్డుకున్నానని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. గురువారం ఢిల్లీలోని నేషనల్

..మిగతా 3 లో



## బీఆర్‌ఎస్ వల్లే టన్నెల్ ప్రమాదం

- తెలంగాణ ప్రాజెక్టులను సర్వనాశనం చేసింది మీరే
- జేబులు నింపుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చారు
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

2 లో

## పొలిటికల్, సినీ వర్గాల్లో.. 'కేదార్' ప్రకంపనలు



### నిర్మాత మరణం చుట్టూ రాజకీయం

- గుండె పోటు కాదు.. హత్య అంటూ అనుమానాలు
- కేదార్ వద్ద సినీ పెద్దలు, రాజకీయ నేతల బ్లాక్‌మనీ
- దుబాయ్‌లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం
- నిర్మాత మృతితో ఏం చేయాలో అర్థంకాక టెన్షన్
- కేదార్, మాజీ ఎమ్మెల్యే షకీల్ మధ్య సన్నిహిత సంబంధాలు
- సీబీఐ దర్యాప్తు జరిపించాలన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే
- ఇంకా ఇండియాకు చేరని మృతదేహం

**విశాలభారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో నిర్మాత కేదార్ శెలగంశెట్టి అనుమానాస్పద మృతి సంచలనంగా మారింది. దుబాయ్ పోలీసులు అనుమానాస్పద మృతిగా పరిగణిస్తున్నారు. మూడు రోజులైన మృతదేహం ఇంకా దుబాయ్‌లోనే ఉంది. దర్యాప్తు పూర్తయితేనే హైదరాబాద్‌కు మృతదేహాన్ని పంపనున్నారు. దుబాయ్‌లోని తన ఫ్లాట్‌లో అతను మృతిచెందిన సంగతి తెలిసిందే. 42 ఏళ్ల కేదార్ మరణంపై అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కాగా అతని మృతిపై విచారణ

..మిగతా 3 లో

## ఇంజనీరింగ్, వృత్తి విద్యలో స్థానికేతర కోటా రద్దు..

### ఏపీ విద్యార్థులకు నో చాన్స్

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
28.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఇంజనీరింగ్, వృత్తి విద్యలో స్థానికేతర కోటా రద్దు..

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఇంజినీరింగ్‌తోపాటు ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో కన్వీనర్ కోటాలో ఇప్పటివరకు అమలవుతున్న 15 శాతం నాన్ లోకల్ కోటా(అన్ రిజర్వుడ్)లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి దాదాపు అన్ని సీట్లు తెలంగాణవాసులే పొందనున్నారు. ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఆ సీట్లకు పోటీపడటానికి అవకాశం ఉండదు. రాష్ట్ర విభజన పూర్తయి పదేళ్లు అయిన నేపథ్యంలో తెలంగాణ స్థానికత, 15 శాతం నాన్‌లోకల్ కోటాకి అర్హులు ఎవరు అనే దానిపై స్పష్టత ఇస్తూ గతంలో జారీ చేసిన ఆదేశాలను ప్రభుత్వం సవరించింది. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం జీవో 15 జారీచేశారు. గతంలో మాదిరిగానే కన్వీనర్ కోటా 70 శాతం సీట్లలో 85 శాతం సీట్లను స్థానికులకు...అంటే ఓయూ రీజియన్(తెలంగాణ రాష్ట్ర పరిధి) అభ్యర్థులకు కేటాయిస్తారు. ఇక మిగిలిన 15 శాతం స్థానికేతర కోటాపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. 2011లో జారీ చేసిన జీవో 74లో ఆ కోటాకు ఓయూ రీజియన్‌తోపాటు ఆంధ్రా వర్సిటీ, శ్రీకృష్ణ దేవరాయ వర్సిటీ(ఎస్‌కేయూ) వారు పోటీ పడవచ్చని పేర్కొంది. తాజా జీవోలో ఏయూ, ఎస్‌కేయూలను తొలగించింది. అంటే ఓయూ రీజియన్ వాళ్లకు మాత్రమే అవకాశం ఉంటుంది.అన్ రిజర్వుడ్‌గా పిలిచే స్థానికేతర కోటా 15 శాతానికి రాష్ట్రంలో చదివిన పిల్లలతోపాటు...గతంలో మాదిరిగానే మరో మూడు కేటగిరీల వారూ పోటీపడొచ్చు.



# తెలంగాణ 'రైజింగ్'ని ఎవరూ ఆపలేరు

మొదటిపేజీ తరువాయి

కుదుర్చుకున్న ఒప్పందాలు సానుకూల వాతావరణానికి అద్దం పట్టాయని అన్నారు. ఏడాదిలోనే రాష్ట్రానికి దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు రాబట్టామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రపంచమంతా ఒప్పుకుంటోందని, ఇక తెలంగాణ రైజింగ్ ఆగదని వ్యాఖ్యానించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి హైదరాబాద్ మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ డెలివరీ సెంటర్‌ని సీఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంబయి, ఢిల్లీ, చెన్నై, బెంగళూరులతో కాకుండా ప్రపంచస్థాయి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోందన్నారు. ఈ విషయాన్ని నేను మొదట్లో ప్రస్తావించినప్పుడు అదో పెద్ద కలగా కొందరు కొట్టిపారేశారన్నారు. డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్, నైపుణ్యాభివృద్ధి, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్ర బిందువుగా మారిందని ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోందని తెలిపారు.

**కొత్తగా 5,000 మందికి ఉద్యోగాలు..**

లైఫ్ సైన్సెస్‌లో అగ్రగామిగా ఉన్న ఆమ్‌జాన్‌ను రాష్ట్రానికి ఆహ్వానించామని.. అంతర్జాతీయ స్థాయి 'బయో ఏషియా' సదస్సును సమర్థంగా నిర్వహించామ్నారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థ డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో సుమారు 60 దేశాల్లో విస్తరించి.. 2.2 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. హైదరాబాద్‌లో 2007లో ప్రారంభమైనప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదిగిందని.. ఇప్పుడు అంతర్జాతీయస్థాయి మౌలిక సదుపాయాలతో 3.2 లక్షల చదరపు అడుగుల స్థలంలో సుమారు 5 వేల మందికి ఉపాధి కల్పించే కొత్త క్యాంపస్‌ను ప్రారంభించడం సంతోషకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**రాష్ట్రాన్ని టెక్నాలజీ హబ్‌గా మారుస్తాం: శ్రీధర్ బాబు**

కాంగ్రెస్ హయాంలోనే ఐటీ రంగం అభివృద్ధి చెందిందని.. ఇందుకు 1992లోనే పునాది పడిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అప్పట్లో ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు ఐటీ రంగం అభివృద్ధికి మార్గనిర్దేశం చేసిందని.. ఆ స్ఫూర్తితోనే హైదరాబాద్‌ను ఐటీ రంగంలో మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. టెక్నాలజీ అంటేనే హైదరాబాద్ వైపు చూసేలా చేస్తామని.. ఆ దిశగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. స్కిల్లింగ్, రీస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కూడా భాగస్వామ్యం కావాలని.. ఏఐ, మెషీన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఎమర్జింగ్ టెక్నాలజీలకు రాష్ట్రాన్ని కేంద్రంగా మారుస్తామన్నారు. త్వరలోనే క్వాంటమ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభించనున్నామని.. ఇందుకు స్విట్జర్లాండ్‌కు చెందిన ఓ దిగ్గజ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సీఈవో, ఎండీ విజయ్‌కుమార్, డిజిటల్ బిజినెస్ గ్లోబల్ హెడ్ పవన్ వాడపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆ 8 మంది చనిపోయారా..?

మొదటిపేజీ తరువాయి

క్రిస్ కూపర్, బీఆర్ఓ అదనపు డీడీ పురుషోత్తం, మరో టన్నెల్ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, ర్యాట్ హోల్ మైనర్లు కలిసి లోపలకు వెళ్లారు. ఆ తరువాత బయటికొచ్చి పరిస్థితిని వివరించారు. గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం సొరంగం కూలిన ప్రదేశంలో పేరుకుపోయిన మట్టి, రాళ్లు, శిథిలాలు, తుక్కును తేలికపాటి పరికరాలతో తొలగించాలని నిర్ణయించారు. సొరంగం కూలిన సమయంలో కార్మికులు బయటికొచ్చేందుకు పరుగెత్తి ఉంటారని, ఈ క్రమంగా శిథిలాల కింద నలిగిపోయి ఉండవచ్చని అంచనా వేశాయి సహాయక బృందాలు. ఇవాళ తవ్వకాలు ప్రారంభిస్తే రెండు రోజుల్లో కార్మికుల ఆచూకీ లభ్యం కావచ్చని భావిస్తున్నారు. మరోవైపు టన్నెల్ కాంట్రాక్టర్ జేపీ అసోసియేటస్ యజమాని జై ప్రకాష్‌గౌర్ మీడియా సమావేశంలో కీలక ప్రకటన చేశారు. టన్నెల్ చివరి వరకు వెళ్లినా 8 మంది కార్మికుల ఆచూకీ లభ్యం కాలేదని బురదలో కూరుకున చనిపోయి ఉంటారని స్పష్టం చేశారు. మృతదేహాలు బయటకు తీసిన తరువాత ప్రాజెక్టు కొనసాగించేది లేనిదీ ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

**మూడు రోజుల్లో ఆపరేషన్ క్లోజ్: మంత్రి ఉత్తమ్**

SLBC టన్నెల్‌లో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు చేస్తున్న రెస్క్యూ ఆపరేషన్ మరో రెండు మూడు రోజుల్లో ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో టన్నెల్ బోర్ మిషన్లు, డీవాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మరో రెండు మూడు నెలల్లో ఎస్.ఎల్.బి.సి పనులను పునరుద్ధరిస్తామని ఆయన ప్రకటించారు.





# తాగునీటికే ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

వాడుకోవడంపై కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఏపీ జలవనరుల శాఖ ప్రత్యేక సీఎస్, జి.సాయి ప్రసాద్, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు.. తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆ రాష్ట్ర ఈఎన్‌సీ అనిల్‌కుమార్, సీఈ రమేశ్ బాబు, ఎస్‌ఈ విజయ్‌కుమార్ హాజరయ్యారు. 'నీటి వాడకంపై ఈఎన్‌సీ స్థాయిలో 15 రోజులకోసారి సమీక్షించుకోండి. కార్యదర్శుల స్థాయిలో నెల రోజులకోసారి చర్చించుకోవాలి. ఆ తర్వాత కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ నెలకోసారి సమావేశమై.. పరిస్థితిని సమీక్షించుకుందాం' అని జైన్ ఈ సందర్భంగా సలహా ఇచ్చారు. వరద సమయంలోనూ పోతిరెడ్డిపాడు నుంచి నీటిని ఏపీ వాడుకుందని.. కేసీ కెనాల్ ద్వారా కూడా నీటిని వాడుకుందని గతంలో చేసిన ఆరోపణలనే తెలంగాణ ప్రస్తావించింది. నాగార్జున సాగర్ నుంచీ వాడేసుకుందని తెలిపింది. ఈ వాదనలను ఏపీ తీవ్రంగా ఖండించింది. వరద నీరు సముద్రంలోకి వెళ్తుంటే రాష్ట్రావసరాలకు వాడుకున్నామని పునరుద్ఘాటించింది. పోతిరెడ్డిపాడు నుంచి నీటిని తీసుకున్నా.. ఆతర్వాత పై నుంచి వచ్చిన వరద కారణంగా శ్రీశైలం జలాశయం నిండినందున.. 20 టీఎంసీల నష్టం వాటిల్లిందన్న వాదనలోనూ పస లేదంది. శ్రీశైలం, సాగర్‌లలో విద్యుదుత్పత్తి ద్వారా దిగువకు నీటిని వదిలి సముద్రంపాలు చేసింది తెలంగాణేనని ఆక్షేపించింది. దీంతో ఛైర్మన్ జోక్యం చేసుకుని.. గతంలో జరిగినవి ఇప్పుడు అప్రస్తుతమన్నారు. ప్రస్తుతం సాగర్ కుడి ప్రధాన కాలువ నుంచి ఏపీకి వదులుతున్న ఏడు వేల క్యూసెక్కులు.. తెలంగాణ కోసం వదులుతున్న తొమ్మిది టీఎంసీలు.. పంటలను కాపాడుకోవడానికి సరిపోతాయో లేదో ఈఎన్‌సీల స్థాయిలో చర్చించుకోవాలన్నారు. ఉన్న నీటిని పంటలకు సర్దుకోవడం.. తాగునీటి అవసరాలు తీర్చుకోవడంపై దృష్టి సారించాలని, ఎలిమినేటి మాధవరెడ్డి కాలువ, హంద్రీనీవా నీటినీ సమీక్షించుకోవాలని సూచించారు. నెల తర్వాత కార్యదర్శుల స్థాయిలో మాట్లాడుకుని.. అవసరాలకు అనుగుణంగా సాగర్‌లో అందుబాటులో ఉన్న జలాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వాడుకోవాలని సూచించారు. రెండు రాష్ట్రాల సీఈల కమిటీ జూన్ వరకు ఏపీకి 55, తెలంగాణకు 63 టీఎంసీలు అవసరమంటూ ఇచ్చిన నివేదికపైనా చర్చించారు. అనంతరం ఛైర్మన్ సూచన మేరకు ఈఎన్‌సీలు వెంకటేశ్వరరావు, అనిల్‌కుమార్ సమావేశమై సుహృద్భావ వాతావరణంలో చర్చించుకున్నారు. అందుబాటులో ఉన్న 60 టీఎంసీల్లో తెలంగాణ 40, ఏపీ 20 టీఎంసీలు వాడుకునేలా కృష్ణా బోర్డు రెండు రాష్ట్రాలకు సిఫార్సు చేసింది.

# టన్నెల్ ఘటనలో.. సర్కారు విఫలం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి ఆరు రోజులు గడుస్తున్నా లోపల చికుక్కున్న 8 మందిని కాపాడలేకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కన్పిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంఘటనా స్థలాన్ని పరిశీలించే సమయం లేదా, ఆయనకు ఎమ్మెల్సీ ఎన్నికలే ముఖ్యమయ్యాయా అని ప్రశ్నించారు. టన్నెల్‌లో సహాయక చర్యలు నామమాత్రంగా జరుగుతున్నాయని, ఆరు రోజుల్లో తట్టెడు మట్టి కూడా బయటికి తీయకపోవడం ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌లో కుర్చీల కొట్లాట మొదలైందని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి మంత్రులు హెలికాప్టర్లలో విహారయాత్రలు చేస్తున్నారని, ఇంటర్వ్యూలు ఇవ్వడంలో పోటీ పడుతున్నారని విమర్శించారు. గురువారం హరీశ్‌రావుతో పాటు మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మర్రి జనార్ధన్ రెడ్డి తదితరులు టన్నెల్‌ను పరిశీలించేందుకు దోమలపెంట చేరుకున్నారు. పోలీసులు ముందు అనుమతించినా ఎక్కువమంది సభ్యులు గుంపుగా వెళుతుండటం, ఫొటోగ్రాఫర్లు, అనుమతి లేని వ్యక్తులు ఉండడంతో అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్ బృందం కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపగా తర్వాత కొంతమందిని అనుమతించారు. సొరంగం లోపలికి వెళతామన్న వారి అభ్యర్థనను అధికారులు తిరస్కరించారు. రేవంత్‌రెడ్డి 15 నెలల పాలనలో 15 మీటర్లు కూడా సొరంగాన్ని తవ్వలేదన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు పార్టీ మారగానే ప్లేట్ ఫిరాయిస్తున్నారని, దిగజారుడు రాజకీయాలకు పూనుకుంటే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15నెలల్లో ఖమ్మం జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయిందన్నారు. సుంకిశాల కుప్పకూలిందని, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో వట్టెం పంపుహౌజ్ నీట మునిగిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు జలకళను కోల్పోయిందని, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి జలదోపిడీ జరుగుతుంటే రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడంలేదని ప్రశ్నించారు. టన్నెల్‌లోకి వెళ్లి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలనుకుంటే పోలీసులు అడ్డుకున్నారని, ప్రజాప్రతినిధులను ఇలా అణచివేస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



# బీఆర్ఎస్ వల్లే టన్నెల్ ప్రమాదం

- **తెలంగాణ ప్రాజెక్టులను సర్వనాశనం చేసింది మీరే**
- **పదేళ్ల పాలనలో ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కూడా ఇవ్వలేదు**
- **జేబులు నింపుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చారు**
- **రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేయడం కంటే.. వారి జేబులు నింపుకోవడం పైనే శ్రద్ధ చూపారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రాజెక్టులను సర్వనాశనం చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులదేనని చెప్పారు. గురువారం దోమలపెంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలను వెల్లడించారు.

నల్లగొండ జిల్లా ప్రజలను ఫ్లోరైడ్ నీటి నుంచి కాపాడటంతోపాటు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించి పరుగులు పెట్టించారన్నారు. సొరంగ పనులు ముందుకుసాగడానికి గత ప్రభుత్వం కరెంట్ కూడా అందించలేదని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ వద్ద ఎంతో నిష్ణాతులైన రెస్క్యూ బృందాలతో సహాయక చర్యలు జరుగుతున్నాయన్నారు. పూర్తిగా పారదర్శకంగా దేశ, విదేశాల్లో ఉన్న టన్నెల్ నిపుణులతో సమన్వయం చేసుకొని రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నామని తెలిపారు. 11 ఏజెన్సీలను కోఆర్డినేట్ చేసి పనులు పర్యవేక్షిస్తున్నామన్నారు. రెండుమూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తవుతుందని, రెండు ,మూడు నెలల్లో టన్నెల్ పనులు పునఃప్రారంభించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల నుంచి పనులు జరుగుతున్నాయని, ఇప్పుడు అనుమతులు అడగటం సిగ్గు చేటని, వారుచెప్పే మాటల్లో అర్థం లేదన్నారు. మాజీ మంత్రులు మాట్లాడుతున్నవి అబద్ధపు మాటలని చెప్పారు. గత ప్రభుత్వంలో పనులు పూర్తి చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిగ్గుండాలన్నారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ఏ ప్రతిపక్ష నాయకుడికి చూసేందుకు అనుమతి ఇవ్వలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు కడితే అక్కడ ఉన్న స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు సైతం అనుమతి ఇవ్వలేదని గుర్తు చేశారు. తాము భిన్నంగా వ్యవహరిస్తున్నామని, సొరంగ సంఘటనను పరిశీలించేందుకు బీఆర్ఎస్ నాయకులకు అనుమతులు ఇచ్చామని చెప్పారు.

గత ప్రభుత్వంలో శ్రీశైలం పవర్‌హౌస్‌లో 9 మంది చనిపోతే ఎవరూ పట్టించుకోలేదని, అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి అక్కడకు వెళ్తుంటే దారిలో అరెస్టు చేశారన్నారు. సొరంగ ఘటనను రాజకీయ లబ్ధికోసం బీఆర్ఎస్ మలుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జగదీశ్‌రెడ్డి మంత్రిగా ఉండి ఎస్ఎల్‌బీసీకి కరెంటు కట్ చేయడంతోనే డీవాటర్ చేయడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయని, గత పాలకులు సక్రమంగా పనిచేసి ఉంటే ప్రాజెక్టు ఎన్నడో పూర్తయ్యేదన్నారు. సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, వి.హన్మంతరావు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ష్ట్రంలో గురువారం ఒక పట్టభద్ర, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు మూడు చోట్ల మినహా అంతటా ప్రశాంతంగా ముగిశాయి. మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో 70.42 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం 3,55,159 మంది ఓటు హక్కు కలిగి ఉండగా 2,50,106 మంది వినియోగించుకున్నారు. మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 91.90 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక్కడ మొత్తం 27,088 మంది ఓటర్లు ఉండగా 24,895 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 93.55 శాతం ఓటింగ్ జరిగింది. మొత్తం 25,797 మంది ఓటర్లకుగాను 24,132 మంది ఓటు వేశారు.

చిర్యాల జిల్లా నస్పూర్ మండలం తీగలపహాడ్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ శ్రేణులను పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తున్నారంటూ బీజేపీ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో బీజేపీ నాయకుడు కమలాకర్‌రావుపై ఎస్సై సుగుణాకర్ చేయిచేసుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో పోలీసుల వైఖరికి నిరసనగా జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. మందమర్రిలో పోలింగ్ కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసుకున్న షామియానాలు, కుర్చీల విషయమై కాంగ్రెస్, భాజపా వర్గాల మధ్య గొడవ జరిగింది. పోలీసులు చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు.

**మార్చి 3న కౌంటింగ్..**

మూడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన కౌంటింగ్ మార్చి 3న కరీంనగర్, నల్గొండ జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో జరగనుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు మూడు రోజులు, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు 36 గంటల చొప్పున సమయం పట్టవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.

# రూ.100 కోట్లతో చిట్టీల వ్యాపారి పరార్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

చాలా మంది చిరుద్యోగులు పైసా పైసా కూడబెట్టి చిట్టీలు కడుతుంటారు. అలా కట్టిన డబ్బులతో వారు ఇంటి అవసరాలను తీర్చుకుంటుంటారు. ఇలా చిట్టీలు కట్టిన సభ్యులను నిండా ముంచి ఓ నిర్వాహకుడు పరారయ్యాడు. ఏకంగా రూ.100 కోట్లకు పైగా సొమ్ము చెల్లించకుండా ఉడాయించాడు. బాధితులు అతడి ఇంటి వద్దకు వెళ్లి లబోదిబోమంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు. బాధితులు తెలిపిన కథనం ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా యాడికి మండలం చందన లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య, భూ లక్ష్మి దంపతులు 18 ఏళ్ల క్రితం నగరానికి వచ్చి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం వీరు బీకేగూడ రవీంద్రా నగర్ కాలనీ సమీపాన సీటైపు కాలనీలో నివాసం ఉంటున్నారు. చదువు లేకపోవడంతో పుల్లయ్య కొన్ని నెలలు అడ్డా కూలీగా పని చేశాడు. ఆ తర్వాత స్థానికులతో పరిచయాలు పెంచుకొని కూలీ పని మానేశాడు. కూలీ పని మానేసి 15 ఏళ్లుగా చిట్టీల వ్యాపారాన్ని చేస్తున్నాడు. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చిట్టీలను పుల్లయ్య నిర్వహించేవాడు. తొలుత గుడిసెల్లో నివాసం ఉన్న అతడు కొద్దికాలంలోనే కోటీశ్వరుడిగా ఎదిగిపోయాడు. పెద్ద భవంతి కట్టి, చిట్టీలు పాడుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా అధిక వడ్డీ ఆశచూపి తన వద్దే ఉంచుకునేవాడు. మళ్లీ అదే సభ్యులతో చిట్టీలు వేయించేవాడు. ఇలా దాదాపు తెలిసిన వారి వద్ద వడ్డీకి రూ.కోట్లు అప్పుగా తెచ్చి విలాస జీవితాన్ని గడిపాడు. సుమారు 2 వేల మంది చందాదారులు ఇతడి వద్ద చిట్టీలు వేశారు.

చిట్టీలు కట్టిన వారు డబ్బులు అడగటంతో పుల్లయ్య ఈ నెల 23 నుంచి 26వ తేదీలోపు డబ్బులు ఇస్తానని చెప్పాడు. ఇలా చెప్పి ఈ నెల 21న కుటుంబ సభ్యులతో కలిసి పరారయ్యాడు. వారు తమ సెల్‌ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి వెళ్లిపోయారు. బుధవారం మధ్యాహ్నం వరకు దాదాపు 700 మందికి పైగా బాధితులు అతడి నివాసం వద్దకు చేరుకున్నారు. అనంతరం వారంతా తమ గోడును ఒకరికి ఒకరు చెప్పుకున్నారు. కొందరు మహిళలైతే కన్నీరు పెట్టుకున్నారు. బాధితుల లెక్క ప్రకారం రూ.100 కోట్లకు పైగా చెల్లించకుండా పుల్లయ్య ఉడాయించాడని తెలిపారు. ఇంకా చాలా మంది పుల్లయ్య బాధితులు ఉన్నారు. దీంతో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. పుల్లయ్య ఇంట్లో నగదు లెక్కించడానికే ఐదు యంత్రాలు ఉండేవని బాధితులు తెలిపారు. చిట్టీల వ్యవహారంపై ఎస్సార్‌నగర్ పోలీసులు స్పందిస్తూ బుధవారం సాయంత్రం వరకు బాధితులెవరూ తమకు ఫిర్యాదు చేయలేదని చెప్పారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
28.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
3
vishalabharathi Telugu Daily





# కన్నుల పండుగగా బోనాల సంబరాలు

**ఆమనగల్లు,విశాలభారతి:** తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామ సమీపంలోని మల్లప్ప గుట్టపై వెలిసిన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం వివిధ గ్రామాలకు చెందిన మహిళలు బోనాల పండుగను సంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలను నెత్తిన పెట్టుకొని భక్తి గీతాలు ఆలపిస్తూ ఎత్తైన కొండపైకి కాలినడకన వెళ్లి స్వామి వారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ముందు పోతురాజు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవాలలో భాగంగా ఆలయంలో భక్తులు సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకున్న
# 2530 మంది ఓటర్లు

- **పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, విశాలభారతి:** సూర్యాపేట ఆనంద విద్య నిలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఎవిఎం పోలింగ్ కేంద్రంలో 991 ఓట్లలకు గాను 935 ఓట్లు పోలయ్యాయి. దానిలో పురుషులు 548, స్త్రీలు 387 ఓట్లు వేసారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2664 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 2530 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, డిఎస్పి రవి, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలిటికల్, సినీ వర్గాల్లో..
# 'కేదార్' ప్రకంపనలు

**తరువాయి భాగం**



ఎందుకు కోరడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను ప్రశ్నించడంతో రేగిన వివాదం కొనసాగుతూనే ఉంది. కేదార్ మరణించి మూడు రోజులైనా అందుకుగల కారణాలు ఏమిటన్నది బయటకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. అతను మరణించే సమయంలో అక్కడ కుటుంబ సభ్యులెవరూ లేరు. పనిమనిషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబాయ్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దుబాయ్‌లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు కేదార్ సన్నిహితుడిగా ఉన్నారు. కేదార్ మృతి అనంతరం షకీల్ అజ్ఞాతంలోకి వెళ్లినట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరికీ మధ్య వ్యాపార సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**కేదార్‌దగ్గర రాష్ట్ర సినీ, రాజకీయ పెద్దల బ్లాక్ మనీ..**

కేదార్ ఆకస్మిక మరణం ఇప్పుడు టాలీవుడ్ టాప్ హీరోలు, రాజకీయ నాయకుల గుండెల్లో గుబులు రేపుతోంది. రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో పాటు ఇండస్ట్రీకి చెందిన టాప్ హీరోలు, డైరెక్టర్స్, ప్రొడ్యూసర్ లకు బినామీగా వ్యవహరించిన కేదార్ వారికి చెందిన వందల కోట్ల రూపాయలతో దుబాయ్‌లో వ్యాపారాలు చేయడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. కేదార్ ఆకస్మిక మరణంతో తమ డబ్బుల పరిస్థితేంటి ఏంటని ఇండస్ట్రీలోని కొంతమంది ప్రముఖులు తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. కేదార్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్న అగ్ర హీరోలు, నిర్మాతలు, దర్శకులు కొంతమంది రాజకీయ నాయకులు కూడా ఆయా వ్యాపారాల్లో వందల కోట్లు పెట్టుబడి పెట్టినట్లుగా తెలుస్తోంది. వీరందరికీ కేదార్ బినామీగా వ్యవహరించేవాడని సమాచారం. తమ డబ్బుల విషయంలో కేదార్ ను కలిసేందుకు ప్రముఖులు తరచూ దుబాయ్ వెళ్లేవారని అక్కడే మూడు నాలుగు రోజులు ఉండి తమ పనులు చూసుకుని వచ్చేవారని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది.

**సీబీఐ దర్యాప్తు చేయాలంటున్న ఎమ్మెల్యే యెన్నం..**

కేదార్ మృతి వెనుక గల మిస్టరీ కేటీఆర్ కే తెలియాలంటూ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ.. కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా మృతి చెందటం పలు అనుమానాలకు దారి తీస్తోంది అన్నారు. కేదార్ మర్డర్ మిస్టరీపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. డ్రగ్స్ దందాలో సినీ ప్రముఖుల ప్రమేయం ఉందని ఇప్పటికే పలుమార్లు బయటికి వచ్చినట్లు గుర్తు చేశారు. సినీ ప్రముఖులు బ్రాండ్ అంబాసిడర్ పేరుతో విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నారని, తర్వాత ఆ చీటర్స్ చేతిలో స్టార్స్ మోసపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా హవాలా దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉందన్నారు.

# మహా పూర్ణాహుతితో ముగిసిన శివరాత్రి వేడుకలు



**సూర్యాపేట,విశాలభారతి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబ శివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు సందర్భంగా చివరి రోజు గురువారం మహా పూర్ణాహుతి నిర్వహించి,శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించారు. గత మూడు రోజులుగా పూజలు నిర్వహించిన ప్రధాన కలశమును స్థానచలనం మహాశివరాత్రి వేడుకలు పరి సమాప్తి చేశారు. అనంతరం అన్నాభిషేక ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, ఆలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ,భట్టారం వంశీకృష్ణ శర్మ,పబ్బ ప్రకాశరావు, బెలిదే అశోక్, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి బ్రహ్మాయ్య, దేవర శెట్టి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రం.. ప్రత్యేకం

## నిష్టతో ఉపవాస దీక్షలు

- **సర్వాంగ సుందరంగా ముస్తాబైన మసీదులు**

**అమన్ గల్లు, విశాలభారతి:** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం శనివారం ప్రారంభం కానుంది . ఉపవాస దీక్ష లో భాగంగా సూర్యోదయానికి ముందు పానీయాలు తీసుకుని సూర్యాస్తమం తర్వాత ప్రార్థన చేసిన అనంతరం తిరిగి ఆహారం తీసుకుంటారు. ఈ మధ్యలో లాలాజలం కూడా జీర్ణాశయంలోని పోనివ్వకుండా జాగ్రత్తపడతారు. ఈసారి ఎండల్లోనే ఉపవాస దీక్షలు జరుగనున్నాయి.

**ఆమనగల్లు,విశాలభారతి :** చంద్రమాసాన్ని అనుసరించి ఇస్లాం క్యాలెండర్ ప్రకారం రంజాన్ను లెక్కిస్తారు. అందుకే నెలవంక కనిపించిన వెంటనే రంజాన్ ప్రారంభమవుతుంది. రంజాన్ సందర్భంగా ముస్లింలు నెల రోజులు నిష్ఠతో ఉపవాస దీక్ష చేస్తారు. వేకువ జామున స్నానాలు ముగించుకొని ఆహారం తీసుకుంటారు. తర్వాత ఫజర్ నమాజ్ చేసి ఉపవాస దీక్షలు మొదలుపెడతారు. రోజంతా ఉపవాసం ఉండి రాత్రి ఈష నమాజ్ ముందు ఖర్జూరాలతో దీక్షను విరమిస్తారు. రోజుకు ఐదుసార్లు భక్తిశ్రద్ధలతో నమాజ్ చేస్తారు. కాగా రంజాన్ సందర్భంగా మసీదులను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

**దానధర్మాలకు ప్రాధాన్యం**

రంజాన్ మాసంలో పేదలకు తమకు తోచిన సాయం చేస్తారు. ఈ మాసంలో పేదలకు డబ్బులు, ఆహారం, దుస్తులు. ఇతరత్రా వాటిని అందిస్తారు. తాము అర్జించిన ఆదాయంలో కొంత మేరకు పేదలకు ఆదుకో వడానికి వినియోగిస్తారు. దీనిని జాకాత్ అంటారు. అభాగ్యులకు పండుగ సందర్భంగా రోజాలో ఉన్న వారికి పండ్లు ఫలహారాలు సమకూర్చుతారు.

**నోరూరించే హలీం..**

రంజాన్ నెల అనగానే రుచికరమైన హలీం అందరికీ జ్ఞాపకం వస్తుంది. ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలు పొట్టేలు మాంసం, చికెన్ తో చేసే హలీం తినేందుకు ఆసక్తి చూపుతారు. ఉపవాసదీక్షతో శక్తిని కోల్పోయిన దీక్షదారుల్లో శక్తిని హలీం నింపుతుందని భావిస్తారు. హలీం ను హిందువు, ముస్లింలు తేడాలేకుండా తింటారు.




### ఇఫ్తార్ జోరు

రంజాన్ నెల అనగానే ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షల తరువాత జ్ఞాపకం వచ్చేది ఇఫ్తార్ విందులే, రంజాన్లో ఉపవాస దీక్ష చేసిన ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడానికి భక్తులు పోటీ పడుతారు. సాయంత్రం ప్రార్థనలు చేసి ఉపవాస దీక్ష విరమించిన వారికి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడంలో ముస్లింలతో పాటు హిందువులు ముందుంటారు. కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి గంగాజమున తెహజీబ్ను గుర్తుకు తెస్తారు. ఇఫ్తార్ తర్వాత మసీదుల్లో తరావీహ్ ప్రార్థనలు జరుగుతాయి.



రంజాన్ పవిత్రంగా కొలుస్తారు ముస్లింలు రంజాన్ ను పవిత్రంగా కొలుస్తారు. ఐదుసార్లు నమాజు రెండు సార్లు ప్రత్యేక ప్రార్థనలు చేయాల్సి ఉంటుంది.

**- సయ్యద్ ఖలీల్**




ఖురాన్ పట్టణా నికి ప్రాధాన్యం ఇవ్వాలి. పూర్తిగా నిష్టతో రంజాన్ ప్రాముఖ్యత ను అందరూ విధిగా పాటించాలి. పవిత్ర మాసం రంజాన్ ఉపవాసాలు అందరూ విజయవంతంగా పూర్తి చేయాలి. నెల రోజుల పాటు జరిగే రంజాన్ ఉపవాసదీక్షలకు సహకరించాలి..

**..........మహబూబ్ ఖురైషీ**



**దైవ చింతనలో గడపాలి**

రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం దైవ చింతనలో గడపాలి. రోజు నమాజ్ కచ్చితంగా ఆచరించాలి. ఉపవాసాలు చేసేవారు. వ్యసనాలకు దూరంగా ఉండాలి.

**- మౌలానా అబ్దుల్ కరీం**



# సజావుగా సాగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

**విశాల భారతి, ఎల్కతుర్తి:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలక్షన్ ఆఫీసర్ల ఆదేశానుసారం నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటల నుండి మండలంలోని పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి మండల కేంద్రంలో ఉన్నటువంటి జడ్.పి.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం చేశారు. ఓటర్ అభ్యర్థులందరూ ఉదయం ఎనిమిది గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో పై పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ స్థానిక ఎమ్మార్వో జగత్ సింగ్ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషనర్ ఆదేశానుసారం కొనసాగించారు ఎటువంటి అల్లర్లు జరగకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగాయి పోలింగ్ కేంద్రాలకు కాజీపేట ఏసిపి ఆర్డీవో ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణలో సజావుగా సాగాయి ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో జగత్ సింగ్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ కేంద్రం 491 రెండవ పోలింగ్ 267 నెంబర్ గా పోలింగ్ కేంద్రాలలో అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు మొత్తం 930 ఓట్లు ఉండగా 751 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రెండో బూతులు ఉపాధ్యాయులు 29 మంది ఉండగా 28 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికలు సజావుగా జరిగాయని స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో జగత్ సింగ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జగత్ సింగ్ ఎస్సై ప్రవీణ్ కుమార్. ప్రొఫెషనల్ ఎస్సై గోవర్ధన్. కానిస్టేబుల్స్ మహిళా కానిస్టేబుల్స్ ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ సీఎం నువ్వా.. నేనా..?

**తరువాయి భాగం**

మీడియా సెంటర్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మెట్రో రెండో దశను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. ''ఎన్నికల ముందు హామిలిచ్చేటప్పుడు.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీ డబ్బులు ఇస్తేనే తెలంగాణను అభివృద్ధి చేస్తానని రేవంత్ చెప్పారా..? కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకుని ప్రాజెక్టులకు రూపకల్పన చేశారా..?'' అని నిలదీశారు. తాను అనేక ఏళ్లుగా తెలంగాణకు సంబంధించిన ఒక్కో ప్రాజెక్టు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సంబంధిత అధికారులతో చర్చిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రికి కూడా ఉత్తరాలు రాశానని గుర్తు చేశారు. ''రేవంత్ బెదిరింపు రాజకీయాలకు భయపడే వారెవరూ లేరు. ఆయన అసమర్థతను కేంద్రంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు రేవంత్ బాధ్యుడవుతారు కానీ.. నేనెందుకు అవుతాను. చేతకాని మాటలు చెప్పి, చేతులు దులుపుకోవాలని చూస్తున్నాడు. మెట్రో రెండో దశకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర రూపాయి లేదు. కనీసం కార్యాచరణ ప్రణాళిక లేదు. ఇవన్నీ పక్కన పెట్టి.. కేంద్రాన్ని, కిషన్ రెడ్డిని బద్నాం చేయాలని చూస్తారా..?'' అని కిషన్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు నివేదికను మొన్ననే పంపించారని తెలిపారు. దానిని అన్ని మంత్రిత్వ శాఖలకు పంపాలని, ఆ తర్వాత ప్రధాని కార్యాలయం సమీక్షిస్తుందని, అప్పుడు కేంద్ర మంత్రి వర్గానికి చేరుతుందని వివరించారు. కేంద్రంలో ఒక వ్యవస్థ ఉంటుందని, రేవంత్ దుందుడుకు వైఖరితో మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

**మైనింగ్ ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ..**

మైనింగ్ రంగంలో రాష్ట్రాల పాత్ర కీలకమని కిషన్ రెడ్డి అన్నారు. మినరల్ బ్లాకుల వేలం, ఉత్పత్తిపై రాష్ట్రాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పదేళ్లుగా ప్రధాని మోదీ నేతృత్వంలో మైనింగ్ రంగంలో ఎంతో ప్రగతిని సాధించామని తెలిపారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈ ఏడాది 448 కొత్త ప్రాజెక్టులను అన్వేషించిందని, అందులో 195 క్లిష్టమైన మినరల్ ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో స్వాతంత్ర్యం తర్వాత గనుల తవ్వకం తగ్గిందని, దాన్ని ఒకటిన్నర రెట్లు పెంచామన్నారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంఎఫ్)లో రూ.లక్ష కోట్లకు పైగా నిధులు జమయ్యాయని తెలిపారు. ఈ నిధుల్లో విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, తాగునీరు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. డీఎంఎఫ్ లో కొత్తగా గృహ, వ్యవసాయ, పశుపోషణ తదితర అంశాలను చేర్చామని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సముద్రపు నీటి నుంచి పొటాషియం వంటివి వెలికితీసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## హిందీ వల్ల పలు భాషలు కనుమరుగు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: హిందీని స్వీకరించి నేడు పలు భాషలు కనుమరుగయ్యాయని, తమిళనాడు ముందే మేల్కొని ఉద్యమిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. త్రిభాష విధానాన్ని తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించడానికి గల కారణాలను ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ కార్యకర్తలకు రాసిన బహిరంగ లేఖలో వెల్లడించారు. తమిళ సంస్కృతిని నాశనం చేయాలని భావించి సంస్కృతం, హిందీ భాషలు ద్వారా ఆర్య సంస్కృతిని రుద్దేందుకు ఎవరు ప్రయత్నించినా దానికి తమిళనేలపై చోటు లేదన్నారు. ఓ రాష్ట్రాన్ని హస్తగతం చేసుకోవాలంటే దాని సంస్కృతిని చేతుల్లోకి తీసుకోవడం, భాషను నాశనం చేయడమే ఉత్తమ మార్గమని ఇటీవల ఉప రాష్ట్రపతి చేసిన వ్యాఖ్యలను మరువలేమని తెలిపారు. హిందీని స్వీకరించిన బిహార్ ప్రజలు క్రమేణా తమ మాతృభాష మైథిలిని మర్చిపోయారని, ప్రస్తుతం చైతన్యంతో మాతృభాష రక్షణకు పూనుకున్నారని పేర్కొన్నారు. అందరూ భావిస్తున్నట్లు ఉత్తర్‌ప్రదేశ్ మాతృభాష హిందీ కాదని, బ్రజ్ భాష అని తెలిపారు. హిందీ, సంస్కృతం భాషల దాడితో గత శతాబ్దకాలంలో 25కుపైగా మాతృభాషలు నాశనమయ్యాయని పేర్కొన్నారు. ద్రావిడ ఉద్యమం కలిగించిన అవగాహన, వరుస పోరాటాల కారణంగా తమ మాతృభాష తమిళం సురక్షితమై, తమిళుల సంస్కృతి ఔన్నత్యం సుస్థిరంగా నిలిచిందని వెల్లడించారు.

# GENERAL NEWS



## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్

నాచారం,విశాలభారతి: మహా శివరాత్రి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ శాంతి యూత్ క్లబ్ ఎస్వి శశిధర్ ఆధ్వర్యంలో ఎస్వైసీ మునిసిపల్ గ్రౌండ్ లో నిర్వహించిన చాందిని క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి గ్రేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని టాస్ వేసి టోర్నమెంట్ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాంతి యూత్ క్లబ్ అధ్యక్షులు కొల్లూరి రవి, ప్రధాన కార్యదర్శి కోయలకొండ రాజేష్, ఉపాధ్యక్షులు మెందరఘు, నిర్వాహకులు తాటిపల్లి శ్రీనివాస్,బండి సంపత్, పి రా మెఘ్రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి



పటాన్ చెరు,విశాలభారతి: మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి తన ఓటును వినియోగించుకున్నారు. గురువారం పట్టబద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా రామచంద్రాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి రామచంద్రాపురం పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంజిరెడ్డితో పాటు ఆయన సతీమణి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి ఓటు వేశారు.





## వైభవంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- స్వామివారికి పట్టు వస్త్రాలు, పుస్తె మెట్టెలు సమర్పించిన ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్

పటాన్ చెరు(అమీన్ పూర్), విశాలభారతి: అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గుట్ట ఆలయంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా రెండవ రోజైన గురువారం వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం కమనీయంగా సాగింది. జంగమ, పూజారుల వేద మంత్రోత్సవాల, ఆలయ పూజారి ప్రహ్లాద్ భక్తులు జయజయ ధ్వనాల మధ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తులను కొలువు తీర్చి కల్యాణం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈఓ శశిధర్ గుప్తా చేతుల మీదుగా స్వామివారికి పట్టు వస్త్రాలు, పుస్తె మెట్టెలు అందించారు. ఈ అపురూప ఘట్టాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తులసీరెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇనాయా ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,విశాలభారతి: ఇనాయ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మౌలాలి లోని కలర్ ఫంక్షన్ హాల్ లో పేద ముస్లిం వికలాంగులకు మరియు వితంతులకు రంజాన్ మాసం సందర్భంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్,సయ్యద్ అభిబ్,సయ్యద్ అఫ్సర్,మాజిద్,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



## పాశమైలారంలో క్రికెట్ టోర్నమెంట్

- క్రికెట్ ఆడిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు,విశాలభారతి: మహాశివరాత్రి సందర్భంగా పటాన్ చెరు మండలం పాశమైలారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ సరిత సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వీక్షించి, క్రీడాకారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. ఆ సందర్భంగా ఆటగాళ్లను అభినందించారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని చెప్పారు. యువత చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆటలు ఆడాలని, ఆటలతో అనేక లాభాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్.సుధాకర్ గౌడ్, శివనందం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## మార్పు కోసం తీర్పునిచ్చారు

తొర్రూరు, విశాలభారతి: మార్పు కోసం మంచి తీర్పునిచ్చారని, ఉపాధ్యాయ లోకం శ్రీపాల్ రెడ్డి వెంటే ఉందని పీ ఆర్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి మద్దతుగా పట్టణంలోని ఎస్ బీఐ ఎదుట పీఆర్ టీయూ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. పోలింగ్ జరిగిన తీరు, ఉపాధ్యాయులు స్పందించిన తీరు తదితర అంశాలపై సంఘ నాయకులు సమాచారం సేకరించారు. సంఘ నాయకులు పోలింగ్ సరళని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకం మార్పును కోరుకుంటున్నారని, సమస్యలు పరిష్కరించే నాయకుడు రావాలనే భావన ఈ ఎన్నికల్లో కనిపించిందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా గత కొన్నాళ్లుగా అంకితభావంతో పనిచేస్తున్న శ్రీపాల్ రెడ్డిని ఉపాధ్యాయులు విశ్వసించారన్నారు. ఆయన మండలిలో ఉంటే ఉపాధ్యాయ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారన్నారు. కొద్దిమంది సంఘంలో పనిచేసి వ్యతిరేక శక్తులుగా మారారని, పార్టీలు, కులాల అండ తో కొందరు బరిలో ఉన్నప్పటికీ వారిని ఉపాధ్యాయ ఓటర్లు విశ్వసించ లేదన్నారు. సంఘం శరణం గచ్ఛామి అని పార్టీలకతీతంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ఎజెండాగా, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, కులాలకు అతీతంగా శ్రీపాల్ రెడ్డి అభ్యర్థిత్వం కనిపించిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జినుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం గౌడ్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, ఇనుగుర్తి మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, చీకటి వెంకన్న, రాయిపెల్లి యాకయ్య, భూసాని సోమయ్య, జిల్లా బాధ్యులు గునిగంటి శ్రీనివాస్, గుర్రం వెంకన్న, మోతే శ్రీనివాస్, కొత్తగట్టు కృష్ణ,చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, సారయ్య, రాజేశ్వర్ రెడ్డి, యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రలోభాలకు ఉపాధ్యాయులు లొంగరు

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి

తొర్రూరు, విశాలభారతి: ప్రలోభాలకు ఉపాధ్యాయులు లొంగరని ఈ ఎమ్మెల్సీ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేలిందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కు మద్దతుగా టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో తొర్రూరు విశ్రాంతిభవనం ఎదుట ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరాన్ని చావ రవి సందర్శించి ఎన్నికల సరళి పై సంఘ నాయకులతో మాట్లాడారు. పెద్దల సభకు రాజకీయ హంగులు కునుము కుంటున్నారని, గౌరవప్రదమైన ఎన్నికలను కొన్ని సంఘాలు డబ్బులకు అమ్ముడుపోయి భ్రష్టు పట్టిస్తున్నాయని విమర్శించారు. ఉపాధ్యాయులు అవినీతి అభ్యర్థులను ఓడించి నిజాయితీ అభ్యర్థికి పట్టం కట్టబోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ,జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శి రమేష్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి జనార్దన్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సబియా భాను, జ్యోతి,టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు చైతన్య, మండల కార్యదర్శి రాయలు, వెంకటేశ్వర్లు, యకయ్య, వంశీకృష్ణ, రంజిత్, బాలు నాయక్, పార్వతి రాథోడ్, భాస్కర్,మహేష్,ప్రభాకర్, హేమాద్రి, లింగరాజు, వెంకన్న, సిఐటియు నాయకులు బొల్లం అశోక్, యాకయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం

- పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు,విశాలభారతి: అమీన్‌పూర్ మునిసిపాలిటీ పరిధిలోని బీరంగూడలో మహాశివరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నయి. ఇందులో భాగంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం కనుల పండువగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ తో కలిసి కళ్యాణంలో పాల్గొన్న కాట సుధా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ కు సన్మానం చేశారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
28.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ఇడ్లీ–సాంబార్, వడా పావ్‌వల్లే గోవాకు టూరిస్టులు రావట్లేదు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: గోవాలో కొంతకాలంగా పర్యాటకుల సంఖ్య తగ్గడంపై స్థానిక ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక్కడి బీచ్‌లో ఇడ్లీ-సాంబార్, వడా పావ్‌లు విక్రయించడం వల్లే విదేశీ పర్యటకుల సంఖ్య తగ్గిందన్నారు. నార్త్ గోవాలోని కలంగూట్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో భాజపా ఎమ్మెల్యే మైఖేల్ లోబో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. “బెంగళూరు నుంచి వచ్చిన వారు బీచ్ దుకాణాల్లో వడా పావ్‌లు అమ్ముతున్నారు. మరికొందరు ఇడ్లీ-సాంబార్ విక్రయిస్తున్నారు. అందుకే గత రెండేళ్లుగా గోవాకు విదేశీ పర్యాటకుల సంఖ్య తగ్గిపోయింది. దీంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది” అని మైఖేల్ లోబో పేర్కొన్నారు. అయితే, పర్యటకంపై ఇడ్లీ-సాంబార్ విక్రయాలు ఏవిధంగా ప్రభావం చూపుతున్నాయన్న విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించనప్పటికీ.. అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. యుద్ధం కారణంగా ఉక్రెయిన్, రష్యా పర్యటకులు కూడా గోవాకు రావడం మానేశారని అన్నారు. గోవాలో విదేశీ పర్యటకుల సంఖ్య తగ్గుముఖం పట్టడానికి ప్రభుత్వం ఒక్కటే కారణం కాదని, అందరూ దీనికి బాధ్యులేనని ఎమ్మెల్యే లోబో పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి గోవా వాసులు తమ దుకాణాలను అద్దెకు ఇవ్వడంపై ఆయన మండిపడ్డారు. గోవాకు విదేశీ పర్యటకుల సంఖ్య తగ్గడంపై కారణాలు అన్వేషించేందుకు టూరిజం శాఖతో సహా భాగస్వామ్య పక్షాలు సంయుక్తంగా భేటీ అయి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. స

## రాందేవ్ రావులో ఆస్పత్రిలో
# ఉచిత డెర్మాటలజీ ఈఎన్ టీ క్యాంప్

- రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు



కూకట్ పల్లి,విశాలభారతి: వచ్చే నెల 2న ఉచిత డెర్మాటలజీ ఈఎన్టీ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు తెలిపారు. ఈ క్యాంపును ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేయనున్నట్లు ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్ . శ్వేత డాక్టర్ డి లావణ్యలు వైద్య శిభిరాన్ని పర్యవేక్షణలో చేస్తారన్నారు. డాక్టర్ల సలహ మేరకు అవసరమైన వారికి సిటి స్కాన్ రూ. 1000, ఎంఆర్ ఐ 2000 లకే చేస్తామన్నారు. అదేవిధంగా మొటిమలు,బొల్లి మచ్చలు,మంగు మచ్చలు,గజ్జి, తామర,ఇతర మచ్చలు,దురదలు, దద్దుర్లు ,అలర్జీలు,జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్టు ఇన్ఫెక్షన్ లకు కూడా పరీక్షలు చేయనున్నామన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష లు పర్యవేక్షిస్థారన్నారని. డాక్టర్ల సలహమేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పి టీ ఏ, ఐ ఎం పి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలియజేశారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు,మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు.



# మార్చ్ 1న మెగా జాబ్ మేళ..

- నిరుద్యోగులకు సువర్ణ అవకాశం
- 18 కి పైగా కంపెనీలు 4 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు
- వివరాలు వెల్లడించిన యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి: మల్ రెడ్డి రంగారెడ్డి యువసేన ఆధ్వర్యంలో మార్చ్ 1 న మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నామని యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం యాచారం మండల కేంద్రంలోని నందివనపర్తి గ్రామంలో మెగా జాబ్ మేళా కరపత్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బొంగులూరు సమీపంలోని ప్రమిద కన్వెన్షన్ హాల్ లో మార్చ్ 1 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాబ్ మేళా లో 18 కి పైగా కంపెనీలు 4 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్హత పది , ఇంటర్మీడియట్ , గ్రాడ్యుయేట్స్ అర్హులని తెలిపారు. నిరుద్యోగులు యువతీ యువకులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడెడ్ల వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నెర్ర శ్రీశైలం ,పొలమోని రామకృష్ణ యాదవ్ , జయప్రకాష్, నందు తదితరులు పాల్గొన్నారు.



## దరువు అంజన్న ను పరామర్శించిన టియూడబ్లూజె(ఐజెయు)అధ్యక్షుడు విరాహత్ అలీ

కూకట్ పల్లి, విశాలభారతి: ప్రజా గాయకుడు తెలంగాణ ఉద్యమ కారుడు ,ఓ యు జెఏసీ ఛైర్మన్ దరువు అంజన్న మాతృమూర్తి కమ్మరి లలితమ్మ పరమ పదించడంతో టియూడబ్లూ జె (ఐ జె యు) అధ్యక్షుడు విరాహత్ అలీ దరువు అంజన్న నివాసానికి వెళ్లి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజన్న తో ఆయన కుటుంబంతో తనకున్న సాన్నిహిత్యాన్ని 1990 దశకంలో సమాజం కోసం,తెలంగాణ ఉద్యమం కోసం తాము కలిసి చేసిన కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు, లలితమ్మ మృతి పట్ల అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని వీరాహత్ అలీ సూచించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె(ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు,దయాకర్ రెడ్డి,మహేందర్,శ్రీనివాస్,అంజన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## శివుని విగ్రహావిష్కరణ చేసిన నాగ సాధువులు

ఆమనగల్లు,విశాలభారతి: తలకొండపల్లి మండల కేంద్రం సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆవరణలో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పురాతనమైన శివాలయ పునర్నిర్మాణం చేసి ఏర్పాటుచేసిన శివుని విగ్రహాన్ని,ఆలయాన్ని బుధవారం రాత్రి హిమాలయాలకు చెందిన నాగ సాధువులు ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ శివ నామస్మరణతో ఆధ్యాత్మిక శుద్ధి, మనశ్శాంతి కలగడమే కాక జీవితంలో సుఖశాంతులు పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కళ్యాణం... కమనీయం

- కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం
- అన్నదానం నిర్వహించిన యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి: యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నందీశ్వర మహాక్షేత్రంలో శివ పార్వతుల కల్యాణం , అన్నదాన కార్యక్రమం యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల లక్ష్మీకళ వెంకటేశ్వర్లు ఘనంగా నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణంలో ముడెడ్ల లలిత వెంకట్ రెడ్డి దంపతులు , కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి కళ్యాణం తిలకించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటె శ్రీశైలం, నర్రె భాష, వరికుప్పల సుధాకర్, పోలేమోని రామకృష్ణ, జయప్రకాశ్, మస్కు కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రె శ్రీశైలం, ముచర్ల యాదగిరి,కొండాపురం శ్రీకాంత్ పాల్గొన్నారు.



# 800 రోగులకు అన్నదానం

- తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్
- డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేని

హైదరాబాద్, విశాలభారతి: అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేని ఆధ్వర్యంలో ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 800 నిరుపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్ పాల్గొన్నారు. హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, ఏపీఆర్ఓ మొహమ్మద్ వహీద్, , మహమ్మద్ హబీబ్ చావుష్, మొహమ్మద్ అబ్దుల్ ముస్తఫా, మాజీ సభ్యుడు జగదీష్, ఎమ్ఎన్ జె చంద్రశేఖర్ మిత్రులు ఉస్మాన్ ఆలి ఉస్మాని పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



పెద్ద అంబర్పేట్, విశాలభారతి: హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాయి నగర్ కాలనీ అమ్మ నగర్ రోడ్డు ఓల్డ్ హయత్ నగర్ కి చెందిన పేరు మల్ల కమలాకర్ అనే వ్యక్తి అదృశ్యం అయినట్లు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ వివరాల్లోకి వెళితే తిరుమల కమలాకర్ తండ్రి సత్య వైఎస్ 44 సంవత్సరాలు వృత్తిరీత్యా ఎలక్ట్రీషన్ గా పనిచేస్తున్నాడని తేదీ 23 ఫిబ్రవరి 2025 నాడు ఉదయం 11 గంటల సమయంలో పని నిమిత్తం ఇంట్లో నుంచి వెళ్లినట్లు అదే రోజు సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో ఎంత సమయం అయినా రాత్రికి రాకపోవడంతో ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని తనకు తెలిసిన వ్యక్తులను స్నేహితుల దగ్గర మరియు బంధువుల వద్దకు వెళ్లి వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదని తిరుమల కమలాకర్ భార్య పేరు మల్లమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు, తిరుమల కమలాకర్ కి ముగ్గురు సంతానం ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నట్లు తెలుస్తుంది.



## ఘనంగా శ్రీ శ్రీ మల్లికార్జున
# స్వామి వారి కళ్యాణం

- పట్టువస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

పెద్ద అంబర్పేట్, విశాలభారతి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లా పూర్మెట్ మండలంలోని కొత్తగూడెం బాట సింగారం గ్రామాలలో బుధవారం రోజు భక్తిశ్రద్ధలతో శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకొని పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... పవిత్రమైన కళ్యాణ మహోత్సవంలో తన చేతిలో మీదుగా జరిపించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, ఆలయ పరిసరాల్లో భక్తుల ఉత్సాహాన్ని ఆధ్యాత్మిక తను మరింత పెంచేలా స్వయంగా వేదికపై వెళ్లి స్వామివారి పూజలు నిర్వహించి భక్తులందరికీ తన ఆశీస్సులు అందజేశారు ఇలాంటి పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టమని భక్తులందరికీ శ్రీ మల్లికార్జున స్వామి కటాక్షం కలగాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండలం మాజీ ఎంపీపీ రేఖా మహేందర్ గౌడ్, బాటసింగారం మాజీ ఎంపిటిసి కేశెట్టి వెంకటేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ పాషా, మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ వనజ శ్రీనివాస్ రెడ్డి, మరియు మండల పార్టీ నాయకులు, స్థానిక యువజన కాంగ్రెస్ , గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని తెలిపారు.



## పిల్లలమర్రిలో భక్తిశ్రద్ధలతో
# శివపార్వతుల కళ్యాణం

సూర్యాపేట,విశాలభారతి: సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా గురువారం తెల్లవారు జామున ఎరకేశ్వరస్వామి దేవాలయం ఎదుట శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా నామేశ్వరస్వామి దేవాలయం నుండి ఉత్సవ విగ్రహాలను పల్లకిలలో బొడ్రాయి సమీపంలోని ఎరకేశ్వరస్వామి దేవాలయానికి తీసుకువచ్చారు. ఉపవాస దీక్షలు, జాగరణ చేసే భక్తులు భారీగా తరలిరావడంతో దేవాలయం కిక్కిరిసింది. గ్రామ పురోహితులు పులి హరి ప్రసాద శర్మ, ఆలయ వంశపారంపర్యం ప్రధాన అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ సంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతు నిర్వహించారు.

**ఆకట్టుకున్న ఊరేగింపు**

మహా శివరాత్రి వేడుకలలో భాగంగా నిర్వహించే శివ పార్వతుల కళ్యాణం మహోత్సవానికి స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి ఎరకేశ్వరస్వామి దేవాలయం ఎదుట నిర్వహించడం ఆనవాయితీ. అదే క్రమంలో నిర్వహించిన ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టకుంది. నెమిలి పింఛంతో చేసిన టోపీలు, ముందు రెండు పశువుల కొమ్ములు, మధ్యలో ఓ అద్దం, చుట్టూ రంగురంగుల అలంకరణ వస్తువులు, భుజానికి అడవి జంతువుల తోలు, నడుము, కాళ్లకు గజ్జెలు, వేసిన ఆదివాసీ నృత్యాలు ఒకవైపు, మరో వైపు మహిళల కోలాట ప్రదర్శనలతో భక్త జనం పులకరించారు.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
28.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రేవంత్ ప్రభుత్వంలో ఆ స్కీమ్ బాగుంది

**స్టేట్‌బ్యూరో, విశాలభారతి :** కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు. ఇవాళ (సోమవారం) మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు.



## పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయం

**తొర్రూరు, విశాలభారతి:**

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయం అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. తొర్రూరు పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈరోజు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మూడు స్థానాల్లో విజయ ఢంకా మోగించబోతోందని తెలిపారు. ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి, నిరుద్యోగ వర్గాలకు అనేక హామీల మీద హామీలను గుప్పించి అమలులో పూర్తిగా వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి సర్కారు కు ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదు అనిq తెలిపారు.317 జీవో వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ పోరాటం చేసింది అని గుర్తెరిగి వారంతా తమ మద్దతు బీజేపీ అభ్యర్థులకు అందించి గెలిపించి ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు జంజిరాల నాగరాజు పాల్గొన్నారు.



## శ్రీరామ్ మోటార్స్‌లో సంతు సేవాలాల్ 286వ జయంతి

- గురువారం స్థల పరిశీలన చేస్తున్న గిరిజన నాయకులు

**నేరేడుచర్ల విశాలభారతి:**

శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో ఉన్న ముత్యాలమ్మ కుంట క్రాస్ రోడ్ దగ్గర,శ్రీ రామ్ మోటార్స్ లో గిరిజన ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జగదాంబ యాడి 286 వ జయంతి కార్యక్రమం అంగరంగ వైభవంగా,జగన్నాధ తండా గ్రామస్తుల నడుమ, గిరిజనలు నడుమ, నిర్వహిస్తున్నట్లు అన్నారు. గిరిజన నాయకులు అందరూ కలిసి నిర్వహిస్తున్నట్లు, సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారు కార్యక్రమానికి నేరేడుచర్ల, పాలక వీడు, గరిడేపల్లి పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని తండాలలో ఉన్న గిరిజన నాయకులు ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా పాల్గొని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు.భోగ్ బండారు కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురువారం స్థల పరిశీలన చేసినట్టు, కార్యక్రమం నిర్వహిస్తున్న వారు మాజీ సర్పంచ్ బాదావత్ సైదమ్మ, సైదా నాయక్,రమావత్ పాండు నాయక్,గిరిజన నాయకులు రమావత్ కోటి నాయక్, డీలర్ మేఘ్య నాయక్, పోస్టు రమేష్,హేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి

**దేవరుప్పల, విశాలభారతి:**

మండలంలోని పొట్టిగుట్ట తండ గ్రామ రైతులు కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లు లేక వరి పంట ఎండిపోతుందని చేసేది ఏమి లేక గొర్రెల మేతకు పంటను వదిలేసి సాగునీరు కోసం ఎదురు చూస్తున్న రైతులకు అటువైపు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెళ్తున్నారని తెలుసుకొని వారితో తమ సమస్య తెలుసుకోగా వెంటనే స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు,మూడు రోజుల్లో నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎండాకాలం కూడా చెరువులు మత్తడి పారేదని,కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని,ఈ కాలువ ద్వారా దాదాపు పాలకుర్తి నియోజకవర్గంలో సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందని,తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల,ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు న్నారు.



## నియామక పత్రాలను ప్రదర్శిస్తున్న జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు

**నేరేడుచర్ల, విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం లో నేరేడుచర్లకు చెందిన 21 మందికి స్థానం లభించింది. జిల్లా ఉపాధ్యక్షులుగా రాచకొండ రామ్మోహన్ రావు, రాచకొండ శ్రీనివాసరావు, పోలా విశ్వనాథం, తడకమళ్ల నరసింహస్వామి, భువనగిరి అంజయ్య, రాచకొండ నాగ మాధవరావు, కందిబండ శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శులు గా ఊటుకూరి నటరాజ్, మాశెట్టి సైదయ్య, నీలా శ్రీనివాస్, గోళ్ల సుధాకర్, యాగా శ్రీనివాసరావు, కొత్తా లక్ష్మణ్, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉప్పల పుల్లయ్య, గజ్జల కోటేశ్వరరావు, మురారి శెట్టి రమేష్, దామెర సత్యనారాయణ, యాదా ఎల్లయ్య, జూలూరి అశోక్, గెల్లి యోగానందం లను నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదు

- పార్టీ మార్పు వార్తలు అవాస్తవం
- ఎమ్మెల్యే యశస్వినిఝాన్సీ రెడ్డిల అడుగుజాడలో నడుస్తాం



**తొర్రూరు, విశాలభారతి:**

పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారాలు అవాస్తవమని కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని డిసిసిబి డైరెక్టర్, తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డిలు అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమపై పార్టీ మారుతున్నట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మా కుటుంబంలో శుభకార్యాలు, సొంత పనులు ఉండడంవల్ల పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డిలను కొద్ది రోజులుగా కలవకపోవడంతో కొంతమంది తమపై దుష్ప్రచారాలు చేశారని అన్నారు. తాము కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకం కాదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు.నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిరోజు యశస్విని, ఝాన్సీ రెడ్డిలతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి దయాకర్ రావు ఓ పెళ్లి ఫంక్షన్ లో కలిసి మాట్లాడితే పార్టీ మారుతున్నట్లు ప్రచారాలు చేశారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 6 ఎంపీపీ,6 జెడ్పిటిసి, సర్పంచ్, ఎంపీటీసీలను గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, ఎర్రబెల్లి రాఘవరావు, చాపల బాపురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,నాయకులు గంజి దేవేందర్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య,జినుగు సురేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,శ్రీనివాస్ చారి, అరవింద్, వెంకన్న యాదవ్, బంగారు శంకర్, మహేష్ యాదవ్,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## సెక్యూరిటీ గార్డులతో ఇదేమి వెట్టి చాకిరి

- ఐఎఫ్టీయు నాయకులు మంగీలాల్ ఆగ్రహం
- ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీనివాస్ తీరు మార్చుకోవాలి

**మణుగూరు, విశాలభారతి:**

ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో ఇదేమి వెట్టి చాకిరీ అని గర్డులతో సెక్యూరిటీ డ్యూటీ కాకుండా ఇతర పనులు చెప్పడం ఏమిటని ఐ ఎఫ్ టి యు నాయకులు మంగీలాల్ ఏరియా సెక్యూరిటీ అధికారిని ప్రశ్నించారు. మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్ (ఏఎస్ఓ) ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. గురువారం నాడు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులతో డ్యూటీ కి భిన్నంగా వెట్టి చాకిరి పనులు చేపిస్తున్న క్రమంలో పి వీరభద్రం అనే కాంట్రాక్ట్ కార్మికుడికి గతంలో ఆపరేషన్ అయి ఉన్న పొట్ట భాగం పగిలి రక్తం స్రావం సన్నివేశం అందరిని కలచి వేసిందన్నారు. సమాచారం తెలుసుకున్న ఐఎఫ్టియు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ హటవుటిగా సింగరేణి ఏరియా హాస్పిటల్ కి చేరుకొని బాధిత సెక్యూరిటీ గార్డ్ వీరబాబుని పరామర్శించారు. వీరబాబుకు మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని సింగరేణి అధికారులను కోరారు. అతను కోలుకునే వరకు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నేపద్యంలో అక్కడే వున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తమ కష్టాలను ఏరియా సేఫ్టీ అధికారి వేదిస్తున్న తీరు చెప్పుకుని కన్నీరు మున్నీరయ్యారని తెలిపారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వీరబాబుకి పూర్తి ఆరోగ్యం కుదుట పడే వరకు పూర్తి ఏఎస్ఓ బాధ్యత వహించాలని, సెక్యూరిటీ గార్డుల పట్ల ఆయన తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు రామ్ అవతార్, భరత్, వీరబాబు, సుధాకర్, రాజేష్, శ్రీకాంత్ జై నరసింహారావు గుత్తుల శ్రీను, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భూమి కోసం పోరాడే వాళ్ళకు అండగా సిపిఎం

- మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి

**మణుగూరు, విశాలభారతి:**

భూమి కోసం పోరాడే ప్రజలకు సిపిఎం అండగా ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు, బుధవారం నాడు పోడు భూముల పోరాట కేంద్రం లో పాయం నర్సింహారావు అద్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఆదివాసులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని,3 పేస్ విద్యుత్ సౌకర్యం కల్పించి సాగునీరు అందిస్తామని చెప్పిన మాటలు మరిచారని విమర్శించారు,వలస ఆదివాసుల పేరుతో ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా, సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు, భారత దేశ పౌరులు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు భారత రాజ్యాంగం ఆర్టికల్ 21ప్రకారం కల్పించిందని అన్నారు, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను కాలం రాస్తున్నారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి సమస్యల పరిష్కారిస్తామని ఇచ్చిన హామీలను మరిచారన్నారు, ఆదివాసీ గ్రామాల్లో మంచినీరు, రోడ్లు, ఇండ్లు లేక అలమటిస్తున్నారని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో గెలిచిన ఎమ్మెల్యేలు గిరిజనులకు అండగా ఉండాలన్నారు, వేములూరు బీట్ పరిదిలో ఆదివాసుల సాగులో ఉన్న భూములలో ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్న వైఖరి మార్చుకోవాలని సూచించారు, ప్రశాంతంగా ఉన్న జిల్లా లో కొంతమంది అటవీ అధికారుల అత్యుత్సాహం వల్ల జిల్లా మొత్తం వలస ఆదివాసులలో ఆందోళన నెలకొందని అన్నారు,సాగు భూముల జోలికి రావద్దని కోరారు, భూమి కోసం పోరాడుతున్న ఆదివాసులకు సిపిఎం అండగా ఉంటుందని చెప్పారు, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్, సిపిఎం మండల కార్యదర్శి పాయం నర్సింహారావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు సాంబశివరావు, మోకాళ్ళ రమేష్, శమంతకమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి యాదవ్ నోట..బీసీ మాట

- ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆసక్తికర వ్యాఖ్యలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలంగా బీసీ వాదం
- ఫలితాలు సైతం బీసీ అభ్యర్థికే అనుకూలం
- రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్





**పటాన్ చెరు,విశాలభారతి:**

మెదక్‌నిజామాబాద్అదిలాబాద్‌కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీసీ వాదం బలంగా పని చేసిందని రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆసక్తికరంగా మాట్లాడారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం రామచంద్రపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాదగిరి యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రధాన అనుచరుల్లో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఒకడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు యాదగిరి యాదవ్ కాంగ్రెస్ కండువా కప్పుకొని ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. అయితే గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తన ఓటు వేసిన అనంతరం యాదగిరి యాదవ్ విడుదల చేసిన ప్రకటన ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి ఓటర్లు ఏకమయ్యారని, బిసి అభ్యర్థికి ఈ సారి పట్టం కట్టడం ఖాయమని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి వాదం బలంగా పని చేసిందని, ఫలితాలు సైతం బిసి అభ్యర్థికే అనుకూలంగా ఉంటాయని తేల్చి చెప్పిన యాదగిరి యాదవ్ మాటలు అందరిని ఆశ్చర్యానికి గురి చేశాయి. ఈ ఎన్నికల ఫలితాలు రాబోవు స్థానిక సంస్థల ఏన్నికలను ప్రభావితం చేస్తాయని, ఆ దిశగానే బిసిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని యాదగిరి యాదవ్ తెలిపారు. మెదక్‌నిజామాబాద్అదిలాబాద్‌కరీంనగర్ జిల్లాలకు చెందిన బిసి టీచర్లు, బీసీ పట్టభద్రులు తమ సత్తాను చూపిస్తారని యాదగిరి యాదవ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా స్వయంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ బీసీల గురించి మాట్లాడడం ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరం లేదు కానీ..పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి బీసీ కాదు కదా..అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల పట్ల కాంగ్రెస్ పార్టీకి చెందిన యాదగిరి యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగానే కాకుండా ఆశ్చర్యకరంగా, అందరినీ ఆలోచింప చేసే విధంగా ఉండడం విశేషం. ఏది ఏమైనా యాదగిరి యాదవ్ వెల్లడించిన ఆసక్తికర విషయాల వెనుక ఏదైనా మతలబు ఉందా?..దేనికి సంకేతం వేచి చూడక తప్పదు మరి.

cinema updates



## సోలో రిలీజ్ సాధ్యమేనా..?

నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న 'హిట్ 3' నుంచి తాజాగా టీజర్ వచ్చింది. అర్జున్ సర్కార్ లాఠీని తాజాగా పరిచయం చేశారు. నాని బర్త్ డే సందర్భంగా విడుదలైన హిట్ 3 టీజర్‌కి అనూహ్య స్పందన దక్కింది. తక్కువ సమయంలోనే అత్యధిక వ్యూస్‌ను సొంతం చేసుకున్న టీజర్‌గా నిలిచింది. కింగ్డమ్ టీజర్ వ్యూస్‌ను క్రాస్ చేసి హిట్ 3 సినిమా వ్యూస్ నమోదు చేసింది. దాంతో హిట్ 3 సినిమాకు ఉన్న బజ్ ఏంటో క్లారిటీ వచ్చింది. నాని సినిమా కావడంతో పాటు హిట్ ఫ్రాంచైజీలో ఇప్పటి వరకు వచ్చిన రెండు సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో హిట్ 3 పై అంచనలు భారీగా ఉన్నాయి. హిట్ 3లో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే అందుకు సంబంధించిన లుక్, టీజర్ రివీల్ అయింది. సినిమాను మే 1న విడుదల చేయబోతున్నారు. తెలుగులో ఆ సమయంలో మరే సినిమా లేదు. దాంతో తెలుగు రాష్ట్రాల్లో సోలో రిలీజ్ దక్కినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. హిట్ 3 విడుదలకు ఒక వారం రోజుల ముందు మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప సినిమా విడుదల కాబోతుంది. ఏప్రిల్ 25న విడుదల కాబోతున్న కన్నప్ప వల్ల హిట్ 3 కి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు. వారం గ్యాప్‌లో కన్నప్పకి హిట్ టాక్ వస్తే సాధ్యం అయినంత ఎక్కువ వసూళ్లు సాధించే అవకాశాలు ఉంటాయి. ఆ తర్వాత కన్నప్ప ఉన్నా ఒక వర్గం ప్రేక్షకులు అటు వెళ్తారు. హిట్ 3 సినిమాకు పెద్దగా డ్యామేజీ అనేది ఉండదు. కానీ మే 1న సూర్య హీరోగా నటిస్తున్న 'రెట్రో' సినిమాను విడుదల చేసేందుకు గాను ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రముఖ తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న రెట్రో సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. త్వరలోనే టీజర్‌తో పాటు పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు మేకర్స్ కొన్ని రోజుల ముందు ప్రకటించారు. దాంతో మే 1 న రెట్రో విడుదల కావడం కన్ఫర్మ్ అనే అభిప్రాయం, నమ్మకం తమిళ్ మీడియా వర్గాల్లో వినిపిస్తుంది.



## సైలెంట్ గా మరకతమణి-2

ఆది పినిశెట్టి హీరోగా కె.ఆర్. కెశరవణన్ తెరకెక్కించిన థ్రిల్లర్ చిత్రం `మరకతమణి ` ఏడేళ్ల క్రితం రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. అప్పట్లో సినిమా తెలుగులో యావరేజ్ గా ఆడింది. అప్పటికే ఆది పినిశెట్టి వరుస పరాజయాల్లో ఉన్నాడు. కానీ ఈ సినిమా ఫలితం కాస్త ఊరటనిచ్చింది. `మరకతమణి` అన్వేషణ నేపథ్యంలో సాగిన థ్రిల్లర్ చిత్రమిది. ఆ మరకతమణి తాకిన వారంతా చనిపోతుంటారు? కానీ ఎలాగైన చేజిక్కుంచుకుని తన కష్టాలను తీర్చుకోవాలన్నది హీరో డ్రీమ్. ఈ క్రమంలో ఏం జరిగింది అన్నదే కథ. అప్పట్లో సెకెండ్ పార్ట్ కి లీడ్ ఇస్తూ కొన్ని హింట్లు వదిలారు. అయితే సినిమాకు డివైడ్ టాక్ రావడంతో వెంటనే సీక్వెల్ తీసే పని పెట్టు కోలేదు. దీంతో ఏడేళ్ల గ్యాప్ అనంతరం మళ్లీ ఆ సినిమాకి సీక్వెల్ పట్టాలెక్కించిన విషయం ఆది పినిశెట్టి తెలిపాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతుందని స్ఫష్టం చేసాడు. ఈ నేపథ్యంలోనే విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన వికీలో కూడా ఎలాంటి సమాచారం అప్ డేట్ లేకపోవడంతో ఈ సినిమా ఇక లేనట్లే అనుకున్నారు. యావరేజ్ గా ఆడినా కానీ రెండవ భాగాన్ని మరింత రక్తికట్టించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. ఈసారి ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళ్ లో కూడా తెరకెక్కిస్తున్నారు. మరకతమణి అప్పట్లో కేవలం తెలుగులోనే తెరకెక్కించారు. తమిళ్ లో అనువాదంగా రిలీజ్ అయింది. తమిళ్ లో అలా రిలీజ్ అయినా ఇక్కడ కంటే అక్కడే మంచి ఫలితాలు సాధించింది. ఈ నేపథ్యంలో `మరకతమణి 2`ని రెండు భాషల్లోనూ రూపొందిస్తున్నారు. ఈ సినిమా అన్ని పనులు పూర్తి చేసుకుని ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.



## టాలీవుడ్‌కి వస్తున్నా..!

తెలుగు ప్రేక్షకులకు కొన్నాళ్ల క్రితం 'అల్లూరి' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ కయాదు లోహర్. ఈ అమ్మడు ఆ సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు దక్కించుకోలేక పోయింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరచడంతో కయాదు లోహర్‌కి పెద్దగా గుర్తింపు దక్కలేదు. దాంతో టాలీవుడ్‌లో ఈ అమ్మడు ఆ తర్వాత ఆఫర్లు సొంతం చేసుకోలేక పోయింది. ఆ సినిమా తర్వాత కోలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకున్న కయాదు ఇటీవల డ్రాగన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రదీప్ రంగనాథ్ హీరోగా రూపొందిన డ్రాగన్ సినిమా తెలుగులోనూ విడుదల అయింది. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ పేరుతో విడుదలైన డ్రాగన్ సినిమా తెలుగులోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. డ్రాగన్ సినిమాలో కయాదు లోహర్ నటనకు తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ అమ్మడు తెలుగులో గతంలో ఒక సినిమా చేసింది అంటే నమ్మశక్యంగా లేదని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా ఉన్న ఈ అమ్మడు త్వరలో ఫంకీ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తెలుగులో డ్రాగన్ సినిమాకు మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో తెలుగులో ఒక వీడియోను ఈమె షేర్ చేసింది. తెలుగు నేర్చుకుంటున్నట్లు చెప్పడంతో పాటు, తెలుగులో డ్రాగన్ సినిమాకు మంచి స్పందన ఇచ్చినందుకు గాను ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసింది. తెలుగులో క్యూట్‌గా మాట్లాడిన ఈమె వీడియో వైరల్ అవుతోంది. కయాదు లోహర్ తన తెలుగు రీ ఎంట్రీని కన్ఫర్మ్ చేసింది. త్వరలో తెలుగులో మళ్లీ వస్తున్నాను అంటూ అధికారికంగా ప్రకటించింది. అంతే కాకుండా ముందు ముందు మరిన్ని తెలుగు సినిమాలతో వస్తాను అంటూ పేర్కొంది. తెలుగు నేర్చుకుని తెలుగులో నటించేందుకు సిద్ధం అవుతున్న కయాదు లోహర్ తెలుగులో మంచి హీరోయిన్‌గా, స్టార్ డం దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో ఈ అమ్మడు నటించబోతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లూరి సినిమాతో నిరాశ పరచిన కయాదు లోహర్‌కి ఫంకీ సినిమా హిట్ ఇచ్చేనా చూడాలి. విశ్వక్ సేన్ హీరోగా జాతిరత్నాలు దర్శకుడు అనుదీప్ కేవి దర్శకత్వంలో రూపొందుతున్న ఫంకీ సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ సినిమాలో ముద్దుగుమ్మ కయాదు లోహర్ నటిస్తున్న కారణంగా తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలుగులో ఈ అమ్మడు ఫంకీ సినిమాతో హిట్ కొడితే మరిన్ని ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. ఈమధ్య కాలంలో ఈమెకు గుడ్ టైం నడుస్తుంది. కనుక ఫంకీ సినిమా సైతం మంచి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.